**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.03.08.2018.**

## <u>షాపు షట్టరు తాళాలు పగలకొట్టి దొంగతనానికి పాల్పడిన కేసులో నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం. 306/ 2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, ఆటోనగర్‌కు చెందిన తమ్మి శెట్టి బాల ఏసు(27)కు ఈ రోజు అనగా ది.03.08.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, భవానీపురం, బ్యాంకు సెంటర్‌కు చెందిన కల్లా గోపి తనకు ఉన్నటువంటి పి.ఎన్.ఆర్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోరు స్టీలు షాపు కలదు ప్రతిరోజు ఉదయం షాపు తెరచి రాత్రి 9.00 గంటలకు తాళాలువేసి ఇంటికి వెళ్ళుతుండగా, ది.22.12.2017వ తేది ఉదయం షాపును శుభ్రం చేయుటకు పనిమనిషి వచ్చి చూడగా షాపు షట్టరు తాళాంను పై నిందితుడు విరగకొట్ట దొంగతనం చేయుటకు ప్రయత్నించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ హెచ్.సి పి.ఎమ్.కృష్ణ గారు కేసు నమోదు చేసి, సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ జనార్ధన గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, ఆటోనగర్‌కు చెందిన తమ్మి శెట్టి బాల ఏసు(27)పై కేసు నిరూపించ బడటంతో, ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.03.08.2018న నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.